ఎలగందల్ టైమ్స్
సంపుటి: 02
సంచిక: 207
ప్రతి అక్షరం ప్రజల కోసం..
తెలుగు దినపత్రిక | కరీంనగర్ | మంగళవారం 21 జనవరి 2025 | పేజీలు 6




## ఎరుపెక్కిన చిగురుమామిడి

భారతదేశ గడ్డపై వందేళ్ల మహొజ్వల పోరాటాలు, త్యాగాల చరిత్ర కలిగిన పార్టీ సీపీఐ అని అలాంటి పార్టీకి చిగురుమామిడి మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించి తిరిగి మండలంలో ఎర్రజెండా ఎగురవేసేందుకు సీపీఐ శ్రేణులు సంసిద్ధం కావాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ)100 సంవత్సరాల ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో రెడ్ షర్ట్ వాలంటీర్లు 100 ఎర్ర జెండాలు చేతబూని సర్వాయి పాపన్న విగ్రహం నుండి బస్టాండ్ మీదుగా మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీకి అగ్రభాగాన చాడ వెంకటరెడ్డి,మర్రి వెంకటస్వామితో పాటు జిల్లా,మండల నాయకత్వం నిలిచారు.

5



సర్వే పారదర్శకంగా చేపట్టాలి

5








# పేదలే.. టాప్ ప్రియారిటీ

- నేటి నుంచి అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో సభలు
- 21వ తేదీ నుంచి 24 వరకు నాలుగు రోజులు
- నాలుగు పథకాల లబ్దిదారుల ఎంపికకు శ్రీకారం
- దరఖాస్తు చేసుకోని వారు కొత్తగా చేసుకునే ఛాన్స్
- కరీంనగర్ జిల్లాలో 313 గ్రామాలు..
- కరీంనగర్ కార్పొరేషన్‌తోపాటు నాలుగు మున్సిపాలిటీలు

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుంచి లాంఛనంగా ప్రారంభించనున్న నాలుగు పథకాల లబ్దిదారుల ఎంపిక కోసం కరీంనగర్ జిల్లాలో అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో సభలు నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేపట్టింది. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా అరికట్టడం, అర్హత లేకున్నా ఈ పథకాల ద్వారా ఫలాలు పొందడాన్ని నివారించడం, నిజమైన లబ్ది దారులకు ప్రభుత్వం నుంచి సాయాన్ని అందించడంలో ఈ సభలు ముఖ్యపాత్ర పోషించనున్నాయి. కరీంనగర్ జిల్లాలో 313 గ్రామ పంచాయతీలుండగా, కరీంనగర్ కార్పొరేషన్‌తోపాటు చొప్పదండి, జమ్మికుంట, హుజురాబాద్, కొత్తపల్లి మున్సిపాలిటీలు ఉన్నాయి. కొత్తపల్లి ఇటీవలే కరీంనగర్ కార్పొరేషన్‌లో విలీనం చేశారు. రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా (రైతు కూలీలకు ఏటా రూ.12 వేల సాయం), ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల పంపిణీ.. ఈ నాలుగు స్కీమ్?లకు లబ్దిదారులను ఎంపిక చేయడం గ్రామసభల ఉద్దేశం. ప్రజలందరి సమక్షంలో సెలక్షన్ ప్రాసెస్‌ను పారదర్శకంగా నిర్వ హించాలన్న ఉద్దేశంతో ఈ నెల 21 నుంచి 24 వరకు నాలుగు రోజుల పాటు అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ స్థానిక సంస్థల్లోని వార్డుల్లో ప్రభుత్వ యంత్రాంగం ఏర్పాట్లు చేపట్టింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సభల నిర్వహణను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది. అన్ని గ్రామాలు, వార్డుల్లో సభలు సజావుగా సాగేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. కరీంనగర్ నగర పాలక సంస్థలో 60డివిజన్లలో వార్డు సభల నిర్వహణకు మున్సిపల్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ నెల 21న 30 డివిజన్లలో, 22న మిగిలిన 30 డివిజన్లలో వార్డు సభలు ఏర్పాటు చేశారు. అందులో 15 డివిజన్లలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, మిగతా 15 డివిజన్లలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సభలు నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్‌పేయ్ తెలిపారు.

- కరీంనగర్, ఎలగందల్ టైమ్స్

2

# పేదలే టాప్ ప్రియారిటీ..

- నేటి నుంచి అన్నిగ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో సభలు..
- 21వ తేదీ నుంచి 24 వరకు నాలుగు రోజులు..
- నాలుగు పథకాల లబ్దిదారుల ఎంపికకు శ్రీకారం..
- దరఖాస్తు చేసుకోని వారు కొత్తగా చేసుకునే ఛాన్స్
- కరీంనగర్ జిల్లాలో 313 గ్రామాలు..
- కరీంనగర్ కార్పొరేషన్‌తోపాటు నాలుగు మున్సిపాలిటీలు..



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుంచి లాంఛనంగా ప్రారంభించనున్న నాలుగు పథకాల లబ్దిదారుల ఎంపిక కోసం కరీంనగర్ జిల్లాలో అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో సభలు నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేపట్టింది. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా అరికట్టడం, అర్హత లేకున్నా ఈ పథకాల ద్వారా ఫలాలు పొందడాన్ని నివారించడం, నిజమైన లబ్ది దారులకు ప్రభుత్వం నుంచి సాయాన్ని అందించడంలో ఈ సభలు ముఖ్యపాత్ర పోషించనున్నాయి. కరీంనగర్ జిల్లాలో 313 గ్రామ పంచాయతీలుండగా, కార్పొరేషన్‌తోపాటు చొప్పదండి, జమ్మికుంట, హుజురాబాద్, కొత్తపల్లి మున్సిపాలిటీలు ఉన్నాయి. కొత్తపల్లి ఇటీవలే కరీంనగర్ కార్పొరేషన్‌లో విలీనం చేశారు. రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా (రైతు కూలీలకు ఏటా రూ.12 వేల సాయం), ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల పంపిణీ.. ఈ నాలుగు స్కీమ్‌లకు లబ్దిదారులను ఎంపిక చేయడం గ్రామసభల ఉద్దేశం. ప్రజలందరి సమక్షంలో సెలక్షన్ ప్రాసెస్‌ను పారదర్శకంగా నిర్వహించాలన్న ఉద్దేశంతో ఈ నెల 21 నుంచి 24 వరకు నాలుగు రోజుల పాటు అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ స్థానిక సంస్థల్లోని వార్డుల్లో ప్రభుత్వ యంత్రాంగం ఏర్పాట్లు చేపట్టింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సభల నిర్వహణను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది. అన్ని గ్రామాలు, వార్డుల్లో సభలు సజావుగా సాగేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. కరీంనగర్ నగర పాలక సంస్థలో 60డివిజన్లలో వార్డు సభల నిర్వహణకు మున్సిపల్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ నెల 21న 30 డివిజన్లలో, 22న మిగిలిన 30 డివిజన్లలో వార్డు సభలు ఏర్పాటు చేశారు. అందులో 15 డివిజన్లలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, మిగతా 15 డివిజన్లలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సభలు నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్?పేయ్? తెలిపారు.

### సభల్లోనే అర్హుల జాబితా ఖరారు..

ఈ పథకాల ద్వారా లబ్ది పొందాలనుకున్న ప్రజలు ఇప్పటికే దరఖాస్తు చేసుకోవడంతో వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన ప్రభుత్వం అర్హత ఉన్నవాటితో ముసాయిదా జాబితాలు తయారు చేసింది. ఈ జాబితాల ప్రకారం ప్రతీ గ్రామంలో ప్రభుత్వ సిబ్బంది పేర్లను చదివి వినిపించి స్థానిక ప్రజల నుంచి ఏదైనా అభ్యం తరాలున్నట్లయితే పరిగణనలోకి తీసుకొని అర్హులైన లబ్దిదారుల జాబితాను ఖరారు చేయనున్నది. ఈ పథకాల ద్వారా కొత్తగా బట్టి పొందాలనుకునే కుటుంబాలు ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోనట్లయితే ఈ సభల్లోనే కొత్తగా అప్లికేషన్లను ఇవ్వడానికి కూడా ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఇప్పటికే ప్రభుత్వానికి అందిన దరఖాస్తుల్లో ఏ స్కీమ్ కింద ఎంత మందికి అర్హత ఉంటుందో క్షేత్ర స్థాయి తనిఖీలు నిర్వహించిన ప్రభుత్వ యంత్రాంగం డ్రాఫ్ట్ లిస్టులను రూ పొందించింది. దీన్ని ప్రామాణికంగా తీసుకుని గ్రామ సభల్లో చర్చలు జరిపి తుది జాబితాను సిబ్బంది రూపొందించనున్నారు. గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ చేయలేకపోయింది. జిల్లాలో చాలా కుటుంబాలు కొత్తగా దరఖాస్తు చేసుకున్నాయి. వాటిని పరిశీలించిన జిల్లా యంత్రాంగం 50 వేల నుంచి 80వేల కుటుంబాలకు కొత్త కార్డులిచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. కొత్తకార్డులతో పాటు పాత కార్డుల్లో సవరణలు కోరుతూ వచ్చిన దరఖాస్తులు వచ్చాయి. ఆపై కేషన్లపై నిర్దిష్ట రిమార్కులతో కలెక్టర్లకు డ్రాఫ్ట్ లిస్టు దేరింది. ఈ వివరాల ఆధారంగా గ్రామ సభల్లో ఫైనల్ లిస్టు ఖరారవుతుంది. ఇప్పటి వరకూ అప్లై చేసుకొని కుటుంబాలకు మళ్ళీ ఖాస్తు చేసుకునేందుకు కూడా ఈ సభల్లో ప్రభుత్వం అవకాశం కల్పించింది వాటిని క్షేత్ర స్థాయిలో వెరిఫై చేసిన తర్వాత ఫైనల్ లిస్టు రూపొందనున్నది. ఇందుకోసం దర ఖాస్తు చే సుకునేవారి ఆధార్, మొబైల్ నంబర్లతోపాటు కుటుంబ పెద్దల వివరాలను కూడా పొందుప ర్చాల్ని ఉంటుంది.

### తుది జాబితా తర్వాతే ఇందిరమ్మ ఇండ్లు..

ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద సొంతిల్లు లేని పేద కుటుంబాల నుంచి వచ్చిన దరఖాస్తులను సర్వే, సూపర్ చెక్ చేసిన ప్రభుత్వ సిబ్బంది డేటాను మొబైల్ యాప్లో అప్లోడ్ చేశారు. గ్రామసభల్లో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు వీటి ఆధారంగా సమావేశాలు నిర్వహించనున్నారు. కొన్ని దరఖాస్తుల్లో లోపాలు ఉండడంతో వాటికి సంబంధించిన రిమార్కులు డ్రాఫ్ట్ లిస్టులో రికార్డయ్యాయి. ఇందిరమ్మ ఇండ్లకోసం గతంలో దరఖాస్తు చేసుకోని కుటుంబాలకు మరోసారి ఈ గ్రామ, వార్డు సభల ద్వారా అప్లై చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. వీటిని పరిశీ లించి ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి అర్హత ఉన్న అప్లికేషన్ల ను ఖరారు చేసిన తర్వాతనే ఈ స్కీమ్ మొత్తానికి తుది జాబితా రూపొందనున్నది. ఈ నెల 26న లాంఛనంగా ఈ నాలుగు పథకాలు ప్రారంభం కానున్నప్పటికీ గ్రామసభల్లో లబ్దిదారుల పేర్లను చదివి వినిపించి ప్రజల నుంచి అభిప్రాయాలు, అభ్యంతరాలను తీసుకున్న తర్వాత వాటికనుగుణంగా ఫైనల్ లిస్టు వెలువడనున్నది. నియోజకవర్గానికి 3500 చొప్పున మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నారు.

### మహిళల పేరు మీదనే ఆత్మీయ భరోసా..

భూమిలేని పేద రైతు కూలీలకు ప్ర భుత్వం ఏటా రూ. 12 వేల చొప్పున ఆర్థిక సాయం చేసే పథకానికి ఇటీవలే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అని ప్రభుత్వం నామకరణం చేసింది. ఈ పథకం ద్వారా లబ్ధిపొందాలనుకునేవారికి నిర్దిష్ట మార్గదర్శకాలను కూడా రిలీజ్ చేసింది. మహిళల పేరుమీదనే ఈ సాయాన్ని అందించాలని నిర్ణయం తీసుకున్నది. ఒకవేళ ఆ కుటుంబాల్లో మహిళలు లేని పరిస్థితుల్లోనే పురుషులకు అందిస్తుంది. ఇంతకాలం గ్రామ పంచాయతీలుగా కొ నసాగిన పలు గ్రామాలు గత రెండేళ్లలో సమీపంలోని మున్సిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్లలో విలీనం కావడంతో వాటిలోని ప్రజలకు కూడా ఈ పథకం కింద సాయం అందించేలా అధికారులకు సర్క్యులర్ జారీ అయింది. గ్రామ, వార్డు సభల తర్వాతనే లబ్ధిదారుల జాబితా ఖరారవుతుంది. నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోనే ఈ సొమ్ము డీబీటీ (ప్రత్యక్ష నగదు బదిలీ) పద్ధతిలో జమ కానున్నది 16 ఏళ్లకే ఆఫ్రికా ఖండంలోని 18,885 అడుగుల కిలి మంజారో పర్వతాన్ని అధిరోహించి చరిత్ర సృష్టించి తొలిసారిగా కరీంనగర్ కు విచ్చేసిన మన పెద్దపల్లి జిల్లా, గర్రెపల్లి కి చెందిన పసెడ్ల సహస్రను సోమవారం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ హృదయ అభినందించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ సహస్ర 16ఏళ్ల వయస్సు లోనే ఇలాంటి గొప్ప సాహసం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆమె మనో ధైర్యం చాల గొప్పదని, తెలంగాణకు పేరు తీసుకురావడం గర్వకారణమని తెలిపారు. సహస్ర గొప్ప విజయం సాధించడంలో ఆమె తల్లిదండ్రులు కోచ్ ఇచ్చిన ప్రోత్సహం కూడా చాలా ప్రశంసనీయమని కొనియాడారు, అదేవిధంగా వచ్చే నెలలో ఆస్ట్రేలియా ఖండంలోని కోసియాస్కో పర్వతాన్ని అధిరోహించేందుకు వెళ్లనున్న సహస్రకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహస్ర తల్లి, దండ్రులు పసెడ్ల రాజు, పసెడ్ల జయ, గర్రెపల్లి మాజీ సర్పంచ్ పడాల అజయ్ గౌడ్ , బోగ రమేశ్?, కోచ్ శివరామకృష్ణ, ప్రసన్న హరికృష్ణ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి..



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ కు భారత రత్న అవార్డు ఇవ్వాలని సోమవారం రోజున కరీంనగర్ లోని కలెక్టర్ కార్యాలయం ఎదటు జిల్లా ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వీరాభిమాని కళ్యాడపు ఆ గయ్య ఎన్టీఆర్ ఏక దీక్ష చేపట్టారు. ఉదయం 10.గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు చేపట్టారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి కళ్యాడపు ఆగయ్య ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఎన్టీఆర్ ఎక దీక్ష ను ప్రారంబించారు. ఈసందర్భంగా కళ్యాడపు ఆగయ్య మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రజల గుండెల్లో శాశ్వతం గుడు కట్టుకున్న గొప్ప నటుడు నాయకుడు అని పేర్కొన్నారు. ఆయనకు దేశ అత్యున్నత గౌరవ పురస్కారం భారత రత్న ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## సహస్ర మనోధైర్యం గొప్పది..

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: 16 ఏళ్లకే ఆఫ్రికా ఖండంలోని 18,885 అడుగుల కిలి మంజారో పర్వతాన్ని అధిరోహించి చరిత్ర సృష్టించి తొలిసారిగా కరీంనగర్ కు విచ్చేసిన మన పెద్దపల్లి జిల్లా, గర్రెపల్లి కి చెందిన పసెడ్ల సహస్రను సోమవారం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ హృదయ అభినందించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ సహస్ర 16ఏళ్ల వయస్సు లోనే ఇలాంటి గొప్ప సాహసం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆమె మనో ధైర్యం చాల గొప్పదని, తెలంగాణకు పేరు తీసుకురావడం



గర్వకారణమని తెలిపారు. సహస్ర విజయం సాధించడంలో ఆమె తల్లిదండ్రులు కోచ్ ఇచ్చిన ప్రోత్సహం ప్రశంసనీయమని కొనియాడారు.

# డివిజన్‌లలో మహిళా సంఘ భవనాల నిర్మాణం

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: మా పాలకవర్గం హయాంలో నగరం నలువైపుల అభివృద్ధి చెందిందని నగర మేయర్ సునీల్ రావు అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా సోమవారం రోజు మేయర్ యాదగిరి సునీల్ రావు 35,53 వ డివిజన్ లలో పర్యటించారు. మొదటగా సప్తగిరి కాలనీలో స్థానిక కార్పోరేటర్ బుచ్చిరెడ్డి తో కలిసి నగరపాలక సంస్థ కు చెందిన 35 లక్షల సాధరణ నిధులతో ఎస్ డబ్లుజీ డ్రైనేజీ పైపులైన్ పనులకు భూమీ పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం డివిజన్ లో దాదాపు 40 లక్షలతో మహిళా సంఘం సభ్యుల కొసం అన్ని రకాల వసతులు కల్పిస్తూ... నూతనంగా నిర్మాణం చేసి మహిళా సంఘం భవనాన్ని కార్పోరేటర్ బుచ్చిరెడ్డి, మహిళా సమాఖ్య సంఘాల సభ్యులతో కలిసి భవనాన్ని ప్రారంభం చేశారు. మరో వైపు నగరంలోని 53 వ డివిజన్ కశ్మీగడ్డ లో స్థానిక కార్పోరేటర్ శ్రీదేవి చంద్రమౌళి తో కలిసి నగరపాలక సంస్థ కు చెందిన 5 లక్షల నిధులతో కలిసి ఎస్ డబ్లుజీ డ్రైనేజీ పైపులైన్, సీసీ రోడ్డు నిర్మాణం పనులకు భూమీ పూజ చేశారు. చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యత తో వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... 5 సంవత్సరాల పదవి కాలంలో నగర ప్రజలకు



మెరుగైన సేవలందించామనే సంతృప్తి మా పాలకవర్గానికి కలిగిందన్నారు. ప్రజల ఆశీర్వాదం, మద్దతుతో రాబోయే రోజుల్లో దీవెనలు అందుకుంటామన్నారు. నగర వ్యాప్తంగా అన్ని డివిజన్ లలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు కావల్సిన మౌలిక సదుపాయాలు కల్పించామని తెలిపారు. స్మార్ట్ సిటీ నిధులతో పాటు వివిధ గ్రాంట్ల నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీది దీపాలు, పార్కులు, వాకింగ్ ట్రాక్ లు, ఓపెన్ జిమ్ములు, మార్కెట్లు, మహిళ, కుల సంఘ భవనాలు, యూత్ క్లబ్ భవనాలు ఇలా చాలా రకాల అభివృద్ధి పనులను చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించామని తెలిపారు. సప్తగిరి కాలనీ, శ్రీనగర్ కాలనీల్లో చాలా అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. కాలనీల్లో చక్కటి రోడ్లు, డ్రైనేజీ లు నిర్మాణం చేయడంతో పాటు కావల్సిన మౌలిక సదుపాయాలు అన్ని కల్పించామని తెలిపారు. సుమారు 40 లక్షల రూపాయలతో మహిళా భవనాన్ని నిర్మించామని, ఈ భవనాన్ని కాపాడుకునే బాధ్యత మహిళలదే అన్నారు. సమాఖ్య సంఘాల కోసం నగరపాలక సంస్థ నిధులతో భవనాలను నిర్మాణం చేశామని తెలిపారు.

# గ్రామసభలను అడ్డుకుంటే రసమయిని తరిమికొడతాం

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:దతిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి సోమవారం ఎల్ఎండి కాలనీలో విలేకరుల సమావేశంలో రసమయి బాలకిషన్‌పై తనదైన శైలిలో విమర్శల దాడి చేశారు.గ్రామసభలపై రసమయి కుట్రలు"రసమయి గారు, సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తామంటే మీకు జలదోషమొచ్చిందా? ఎవరైనా గ్రామసభల్లో అడ్డంకులు సృష్టించేందుకు వస్తే, కుక్కలు తరిమినట్టు తరిమి కొడతాం," అంటూ మోరపల్లి రమణారెడ్డి నిప్పులు చెరిగారు. గ్రామసభలు అంటే ప్రజల అభ్యున్నతికి ఒక వేదిక, కానీ రసమయి దాన్ని తన రాజకీయ పావుగా ఉపయోగించాలనుకుంటున్నారు అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు."పథకాల అమలు మీకు ఇష్టం లేదా?"ప్రభుత్వం తొలిసారిగా నాలుగు ముఖ్యమైన పథకాల ద్వారా నిరుపేదల జీవితాలను



మెరుగుపరచాలని చూస్తుంటే, రసమయి దాన్ని అడ్డుకోవడం ఏ అర్థం వస్తుందో ప్రజలు అడగాలి. రేషన్ కార్డులు, ఇళ్ల పథకాల ప్రక్రియ ప్రారంభమవుతుండగానే రసమయి గారు దాన్ని అడ్డుకోవడానికి పిలుపునివ్వడం దురుద్దేశపూరితంగా కనిపించదా? అంటూ రమణారెడ్డి ప్రశ్నించారు. కులాసా చేసిన రసమయి గతం "మొదటి సారి ఎమ్మెల్యేగా పోటీ చేసేటప్పుడు రసమయి దగ్గర గుంట భూమి కూడా లేకుండా, తన భార్య పేరిట సిద్దిపేటలో ఒక్క ఇల్లు మాత్రమే ఉందని ప్రచారం చేసుకున్నారు. ఆ గోచి గొంగడితో పేదల మనసు దోచిన రసమయి, ఇప్పుడు కోట్ల విలువైన విల్లాలు ఎలా నిర్మించుకున్నారో మాకు చెబుతారా?" అంటూ రమణారెడ్డి చురకలంటించారు."ఆస్తులు లేవంటారు, గడ్డికి వేలంటారు" గుండారంలో ఇల్లు, కొంపెల్లిలో రూ. 4 కోట్ల విలువైన విల్లా, బోయినపల్లిలో బంగ్లా%ౌ% ఇన్ని కట్టుకున్న రసమయి గారు, అసలు ఈ డబ్బు ఎక్కడ్నుంచి వచ్చింది? ఇది అవినీతి సొమ్ము కాదంటారా? అని రమణారెడ్డి సూటిగా ప్రశ్నించారు. "రసమయి గారు, అవినీతి గురించి మాట్లాడే ముందు మీ ఇంటి అద్దాలు గట్టిపడాలనుకుంటే చాలు. మరి బహిరంగ విచారణకు సిద్ధమా?" అని ఆయన సవాలు విసిరారు.విజయవంతంగా నిర్వహించేందుకు తమ మద్దతు ఉంటుందని రమణారెడ్డి స్పష్టం చేశారు.

# ఆరోగ్య శ్రీ సేవలు నిలిపివేయడం సరైంది కాదు

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్ లో ప్రైవేట్ ఆస్పత్రులు ఆరోగ్యశ్రీ సేవలు నిలిపి వేశారని దీంతో చాలామంది రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే వాటిని పున ప్రారంభించాలని యుగంధర్ ఒక ప్రకటన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ సేవలు గత పది రోజులుగా నెట్ వర్క్ ఆసుపత్రులన్నీ డయాలసిస్ లాంటి అత్యవసర సేవలు మినహా మిగిలిన అన్ని రకాల సేవలు నిలిపివేసి అని ఆరోగ్యశ్రీ కౌంటర్లను యజమాన్యాలు మూసివేశయని దీంతో పేద రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ కార్డు తీసుకుని ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్తే చికిత్స చేస్తారని ఆశతో వెళ్లిన ప్రజలకు నిరాశలు ఎదురవుతున్నాయని గత బిఆర్ఎస్ హాయంలో బిల్లులు పెండింగ్లో ఉంచడం వల్ల ఈ దుస్థితి దాపురించిందని ఆరోపించారు. పెండింగ్ బిల్లులన్నింటిని చెల్లిస్తే తప్ప తిరిగి ఆరోగ్యశ్రీ సేవలను పునరుద్ధరించలేమంటూ ఆసుపత్రి యజమాన్యాలు తేల్చి చెప్పడంతో పేద, మధ్యతరగతి ప్రజలు ఆసుపత్రులకు వెళ్లి తమకు వైద్యం అందించాలంటూ ప్రాధేయపడుతున్నారని ముఖ్యంగా కార్డియాలజీ, న్యూరో,ఆర్థో, యూరాలజీ, నెఫ్రాలజీ వంటి అత్యవసర సేవలు కావలసిన పేషెంట్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.



సుదూర ప్రాంతాల నుండి వైద్యం కోసం వస్తున్నారని ఆరోగ్యశ్రీ నిలిపివేసారు అనడంతో నిరాశతో వెనుదిరాగాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు.

కరీంనగర్లో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, చల్మెడ, ప్రతిమ కళాశాలలో మాత్రమే ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగుతున్నాయని ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు లేక అన్ని రకాల పరీక్షలు మందులు అందుబాటు లేకపోవడంతో పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం వెంటనే ఆరోగ్యశ్రీ సేవలను పునరుద్ధరించి పేద ప్రజల ప్రాణాలను కాపాడాలని, ఆసుపత్రి యజమాన్యాలతో రాష్ట్ర ప్రభుత్వం, వైద్య శాఖ వెంటనే చర్చలు జరిపి త్వరగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## స్టేట్ లెవల్ హ్యాండ్ బాల్ పోటీల్లో సత్తాచాటిన 'సరస్వతి' విద్యార్థి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ లో తొమ్మిదో తరగతి చదువుతున్న బి.అక్షిత్ స్టేట్ లెవల్ హ్యాండ్ బాల్ పోటీల్లో సత్తాచాటినట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలను కరీంనగర్ జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించగా కరీంనగర్ జట్టు తరఫున ప్రాతినిథ్యం వహించిన అక్షిత్ మెరుగైన ఆటతీరుతో జట్టు గెలుపునకు దోహదపడ్డాడు. రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటిన అక్షిత్ ను స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్, కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, పీఈటీ సాయికృష్ణ, టీచర్స్ అభినందించారు.

## సావిత్రిబాయి జాతీయ ఐకాన్ 2025 అవార్డు అందుకున్న గాలిపెల్లి కుమార్

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్ జిల్లా కరీంనగర్ మండలం, బొమ్మకల్ గ్రామానికి చెందిన సమాజ సేవకులు గాలిపెల్లి కుమార్ రక్త దానం, అన్న దానం సమాజానికి చేస్తున్న సేవలు గుర్తించిన అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ వారు వారి ఐదవ వార్షికోత్సవం మరియు సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాల సందర్భంగా తేదీ: 20-01 -2025 సోమవారం రోజున హైదరాబాద్ రవీంద్ర భారతి లోని ఆడిటోరియంలో మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ మరియు ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు సరోజనమ్మ చేతుల మీదుగా ఈ అవార్డును ప్రధానం చేశారు.ఈ సందర్భంగా గాలిపెల్లి కుమార్ మాట్లాడుతూ నేను చేస్తున్న సేవలకు గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసిమాకు సావిత్రిబాయి పూలే జాతీయ ఐకాన్ 2025 అవార్డును ప్రధానం చేశారు. నేను చేస్తున్న సేవా కార్యక్రమాలు దీనికి ముఖ్యంగా నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న రక్త దాతలకు ప్రతి ఒక్కరికి అలానే సోషల్ మీడియా అన్నలకు, మిత్రులకు నన్ను కన్న తల్లిదండ్రులకి ఈ అవార్డుని అంకితం ఇస్తున్నాను .

## బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలి...

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: గ్రామాల్లో విచ్చలవిడిగా,పుట్టగొడుగుల పుట్టుకొస్తే బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలని బిఎస్పి పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ తెలిపారు.సోమవారం చిగురుమామిడి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో బిఎస్పి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే రాష్ట్రంలో బెల్టు షాపులు ఉండవని సీఎం రేవంత్ రెడ్డి పలు బహిరంగ సభలలో మాట్లాడాలని బీఎస్పీ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ తెలిపారు.

## బిసిలకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ః బి.సి లకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి డిమాండ్ చేస్తూ %ాదీజ% జాతీయ సెమినార్లు జరపాలని ఫిబ్రవరి 6 మరియు 7న చలో ఢిల్లీ కార్యక్రమం ఏర్పాటు చేసి చేసినట్లు రాజ్యసభ జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, ఒరిస్సా రాష్ట్రాల నుండి పెద్ద యెత్తున పోల్గొంటారని తెలిపారు. ఈ ఛలో డిల్లీ కార్యక్రమానికి సంబందించిన వాల్ పోస్టర్ ను ఆర్. కృష్ణయ్య విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి బోను దుర్గా నరేశ్, గుజ్జ కృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సెమినార్ లో వివిద పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులు పాల్గొంటారని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు బి సి లను ఓటు బ్యాంకు గా వాడుకుంటున్నారు. రాజ్యాధికారంలో వాట ఇవ్వకుండా 75 సం.లుగా అన్యాయం చేస్తూన్నారు. జెండాలు మోసుకుంటు, జిందాబాద్ ల నినాదాలు ఇస్తూ బిసిలను వాడుకుంటున్నారని అన్నారు. బిజెపి పార్టీ బీసీ వర్గానికి చెందిన నరేంద్ర మోడీని ప్రధానమంత్రిగా చేశారు. ఇటివల నలుగురు గవర్నర్లు బి.సి వర్గానికి చెందిన వారిని నియమించారు. జాతీయ బీసీ కమిషన్ కు రాజ్యాంగ బద్ధమైన హెూదా ఇచ్చారు. కేంద్రంలో బి.సి రిజర్వేషన్లను వర్గీకరించడానికి కమిషన్ ను నియమించాలి. ఇంకా మిగిలింది బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీలకు సామాజిక న్యాయం కల్పించామన్నారు. కేంద్రంలో బి.సి.లకు ప్రత్యక మంత్రిత్వ శాఖ పెట్టాలి మనది ప్రజాస్వామ్య దేశం. ఈ దేశం లో ని ప్రతి కులానికి, సామాజిక వర్గానికి వారి వారి జనాభా ప్రకారం విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో ప్రాతినిధ్యం కల్పించడం ప్రజాస్వామ్య మౌలిక లక్షణం. బీసీలకు విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించారు. కానీ రాజకీయ రంగంలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించలేదు. రాజ్యాంగ రచన సమయంలోనే బి.సి లకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి. కానీ కల్పించలకుండ అన్యాయ%శీ% చేశారు. 75 సంవత్సరాల కాలంలో 121 సార్లు రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో పెట్టారు కానీ బీసీలకు రాజ్యాధికారం లో వాటా కల్పించడానికి పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టలేదు.

## ఇందిరమ్మ సభలను పట్టణ ప్రజలు వినియోగించుకోవాలి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ఃతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీల్లో భాగంగా మంగళవారం నుంచి నిర్వహించనున్న నిర్వహించే ఇందిరమ్మ సభలను పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని కాంగ్రెస్ పార్టీ 36వ డివిజన్ ఇంచార్జ్ పొన్నం మధు కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుల జారీపై ఉత్తమ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారని, జాబితాలో పేర్లు రానివారు ఆందోళన చెందవద్దని 21 నుంచి నిర్వహించే ఇందిరమ్మ సభల్లో అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారని పేర్కొన్నారు.ఇక పాత రేషన్ కార్డులను తొలగిస్తారని ప్రతిపక్షాలు చేస్తున్న చౌకబారు ఆరోపణలను ప్రజలు పట్టించుకోవద్దని పాత రేషన్ కార్డుల్లో కొత్త వారి పేర్లను ప్రభుత్వం జతపరుస్తుందని, గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వకుండా ఈరోజు ప్రభుత్వం ఇస్తున్నటువంటి రేషన్ కార్డులపై తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆరు గ్యారంటీలో అర్హులైన వారందరికీ వచ్చేలా రేషన్ కార్డులు అందించేలా కృషి చేస్తుందని పేర్కొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా బిజెపి పనిచేస్తుంది..



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ఃదభారతీయ జనతా పార్టీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆలోచన విధానాలు, ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందని నిజమాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రోజున కరీంనగర్ లోని సాయి మహాలక్ష్మి గార్డెన్లో సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమ సన్నాక సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ పై కాంగ్రెస్ ది కపట ప్రేమ అన్నారు. గత 75 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ బాబా సాహెబ్ డా. భీమ్ రావు అంబేద్కర్ ను పలుమార్లు అగౌరవపరిచిందన్నారు. అంబేద్కర్ పై కాంగ్రెస్ కు ఉన్న వ్యతిరేక మనస్తత్వం కారణంగా భారతరత్న ఇవ్వలేదని, పాత పార్లమెంట్ హాల్లో కనీసం అంబేద్కర్ ఫోటోను పెట్టలేక పోయిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడిచిన చరిత్ర కాంగ్రెస్కే ఉందని , రాజ్యాంగాన్ని కాలరాసి దేశంలో ఎమర్జెన్సీ రోజులు తీసుకువచ్చిన చరిత్ర కాంగ్రెస్ దన్నారు. కాంగ్రెస్ విభజన ఎజెండాకు వ్యతిరేకంగా దేశాన్ని రక్షించడంలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారన్నారు. ముఖ్యంగా బిజెపి ఎప్పుడు అంబేద్కర్ అడుగజాడల్లోనే నడుస్తుందన్నారు. అంబేద్కర్ కు భారతరత్న ఇవ్వడానికి బిజెపి కృషి చేసిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో సబ్ కా సాత్ సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ , సబ్ కా ప్రయాస్ లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా సామాజిక న్యాయం కోసం కృషి చేసేందుకు , శాశ్వత స్ఫూర్తిని రగిలించేందుకు అంబేద్కర్ జీవితానికి సంబంధించిన కీలక ప్రదేశాలను బిజెపి మోడీ ప్రభుత్వం పంచ తీర్థంగా మార్చిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం చూపిన బాటతోనే 370 ఆర్టికల్ రద్దు జరిగిందన్నారు. బిజెపి రిజర్వేషన్ లను పొడిగించిందని, అట్రాసిటీ చట్టాన్ని మరింత బలోపేతం చేసిందన్నారు. బిజెపి అంబేద్కర్. ను గౌరవిస్తూ ఆయన అడుగుజాడల్లో నడుస్తుంటే కాంగ్రెస్ బిజెపి పై దుష్ప్రచారాన్ని ప్రారంభించిందని, రాజ్యాంగాన్ని మారుస్తుందని , రిజర్వేషన్లు ఎత్తివేస్తుందని ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేసిందన్నారు. ముఖ్యంగా బిజెపి శ్రేణులు కాంగ్రెస్ దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలని విజయవంతంగా జరగాలన్నారు.

# కనీవిని ఎరుగని రీతిలో కరీంనగర్ అభివృద్ధి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ః కరీంనగర్ పట్టణాన్ని కనీవిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేశామని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ లోని 32 వ డివిజన్ లో దాదాపు 50 లక్షల పైగా నిధులతో చేపట్టనున్న సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్. నగర మేయర్ యాదగిరి సునీల్ రావు డివిజన్ కార్పొరేటర్ మర్రి భావన - సతీష్ తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ హయాంలో వందలాది కోట్ల రూపాయలతో కరీంనగర్ పట్టణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు. రహదారులు, డ్రైనేజీల నిర్మాణంతోపాటు లైటింగ్ సిస్టం ఏర్పాటు చేసి కరీంనగర్ దశ దిశను మార్చామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులతో పాటు స్మార్ట్ సిటీ కింద మంజూరైన 350 కోట్లతో కరీంనగర్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కరీంనగర్లో చేపట్టిన అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలని కోరారు. నిధులు మంజూరు చేయించి కరీంనగర్ ను మరింత అభివృద్ధి చేయాలని కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులను కోరారు.

# ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటానికి పాలాభిషేకం



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ః ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ కు గోదావరి జలాలను విడుదల చేయడంతో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం లోని రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులు సాగు చేసిన యేసంగి పంటలు ఎండిపోకుండా చివరి మడి వరకు సాగునీరు అందజేస్తున్న ఘనత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు దక్కుతుందన్నారు. గంగాధర గడ్డపై గోదారమ్మను పరవాళ్ళు తొక్కించి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అపర భగీరథుడిగా మారాడని కొనియాడారు. గత కేసిఆర్ ప్రభుత్వం హాయంలో 10 ఏండ్లలో ఒక్కసారి కూడా జనవరి మాసంలో నీటిని విడుదల చేయలేదని గుర్తు చేశారు. పంటలు ఎండిపోతున్నాయి సాగునీరు విడుదల చేయించాలని రైతుల కోరితే రాళ్ల వాన పడి పంటలు ఎండిపోయాయి అనుకోవాలని రైతులను అవమానపరిచిన చరిత్ర టిఆర్ఎస్ పార్టీ నాయకులదని గుర్తు చేశారు. నారాయణపూర్ రిజర్వాయర్ కు నీటిని విడుదల చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యముకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ తోట కరుణాకర్, మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, రోమాల రమేష్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, బూరుగు గంగన్న, వొడ్నాల యగ్నేష్ రాచమల్ల భాస్కర్, గంగాధర సుదర్శన్, నాగేందర్, పడాల రాజయ్య, తాళ్ల శ్రీనివాస్, నగేష్, గుజ్జుల బాపురెడ్డి, నరస గౌడ్, అట్ల రాజిరెడ్డి, బత్తిని సత్తయ్య, మోహన్ రెడ్డి, జారతి సత్తయ్య,రాజేశం, రైతులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఎంపిక సర్వే పారదర్శకంగా చేపట్టాలి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం లబ్దిదారుల ఎంపిక సర్వే పారదర్శకంగా చేపట్టాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. సోమవారం రామడుగు మండలం వెదిర గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, గోపాల్ రావు పేట గ్రామ శివారులో జరిగిన క్షేత్రస్థాయి సర్వేను కలెక్టర్ పమేలా సత్పతి అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా సర్వే వివరాలు నమోదు చేయాలన్నారు. రేషన్ కార్డుల జారీకి సంబంధించి కుటుంబ ఆర్థిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. రైతుభరోసా కింద కేవలం సాగు భూముల వివరాలనే నమోదు చేయాలన్నారు. నిర్మాణాలు ఉన్న స్థలాలు, కోళ్ల ఫామ్, రైస్ మిల్లులు లాంటి పరిశ్రమలు ఉన్న స్థలాల వివరాలు నమోదు చేయొద్దని వివరించారు. ఇందిరా ఆత్మీయ భరోసా పథకం కోసం 2023-24లో కనీసం 20 రోజులు ఉపాధి పని చేసిన భూమి లేని కూలీలనే ఎంపిక చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, ప్రియదర్శిని, ఉన్నారు.

# మార్కెట్ చివరి దశ పనులు తనిఖీ చేసిన మేయర్



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: తెలంగాణ రాష్ట్రం లోనే అత్యుత్తమ మైన మార్కెట్ గా పద్మానగర్ సమీకృత మార్కెట్ ఉండబోతుందని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా సోమవారం రోజు 16 వ డివిజన్ లో కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్ తో కలిసి పద్మానగర్ సమీకృత మార్కెట్ ను సందర్శించారు. 16.50 కోట్లతో నూతనంగా అభివృద్ధి చేసిన మార్కెట్ లో చివరి దశ పేయింటింగ్, నెంబరింగ్ పనులను తనిఖీ చేసి పరిశీలించారు. పనులను పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ సంధర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... ప్రజలకు పరిశుభ్రమైన ఆహార పదార్థాలను అందించడమే లక్ష్యంగా నగరంలో సమీకృత మార్కెట్లను నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. పద్మానగర్ సమీకృత మార్కెట్ ను మాడ్రన్ మార్కెట్ గా నిర్మాణం చేశామని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్ లో పేయింటింగ్, నెంబర్ వేసే చివరి దశ పనులు కొనసాగుతున్నాయని అన్నారు. జనవరి మాసంలోనే పద్మానగర్ సమీకృత మార్కెట్ ను ప్రారంభం చేసి... ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. సమీకృత మార్కెట్ కు సంబంధించిన వెజ్ నాన్ వెజ్ స్టాల్స్, షట్టర్లు లక్కి డ్రా ద్వారా కూడ కేటాయించడం పూర్తైందని తెలిపారు. నగరంలో 4 సమీకృత మార్కెట్లను నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. మార్కెట్ కు వచ్చిన వారు కూరగాయలతో పాటు మాంసం, కిరాణ సంబంధించిన ఆహార పదార్థాలు అన్ని ఒకే చోట లభించేలా అత్యాధునిక హంగులతో మార్కెట్లను నిర్మాణం చేశామని తెలిపారు. ఈ మార్కెట్లో సుమారు 193 మంది వెండర్స్ అమ్మకాలు కొనసాగించేలా ఏర్పాట్లు చేశామన్నారు. హైజెనిక్ కండీషన్ లో కూరగాయలు, మాంసం, చేపలు అమ్ముకునేలా ప్రణాళిక ప్రకారం ప్లాట్ ఫాం నిర్మాణం చేసి... అందులో లైటింగ్, ఫ్యాన్లు , నీటి సౌకర్యం కల్పించామన్నారు. అంతే కాకుండా వచ్చే వారికి పార్కింగ్, మరుగు దొడ్ల వసతితో పాటు ప్రత్యేకంగా కిరాణ వస్తువులు అమ్ముకోడానికి 22 షెటర్లను కూడ నిర్మాణం చేశామని తెలిపారు.

# రానున్న ఎన్నికల్లో ఎర్రజెండా ఎగురవేయాలి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:భారతదేశ గడ్డపై వందేళ్ల మహోజ్వల పోరాటాల,త్యాగాల చరిత్ర కలిగిన పార్టీ సీపీఐ అని అలాంటి పార్టీకి చిగురుమామిడి మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించి తిరిగి మండలంలో ఎర్రజెండా ఎగురవేసేందుకు సీపీఐ శ్రేణులు సంసిద్ధం కావాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ)100 సంవత్సరాల ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో రెడ్ షర్ట్ వాలంటీర్లు 100 ఎర్ర జెండాలు చేతబూని సర్వాయి పాపన్న విగ్రహం నుండి బస్టాండ్ మీదుగా మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీకి అగ్రభాగాన చాడ వెంకటరెడ్డి,మర్రి వెంకటస్వామితో పాటు జిల్లా,మండల నాయకత్వం నిలిచారు. ర్యాలీ అనంతరం మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో వందేళ్ల ఉత్సవాల బహిరంగ సభ సిపిఐ మండల కార్యదర్శి నాగిని లక్ష్మారెడ్డి అధ్యక్షతన ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్ర్యం నా జన్మ హక్కు అని పోరాటాలు జరుగుతున్న క్రమంలో 1925 డిసెంబర్ 26న ఉత్తర ప్రదేశ్ లోని కాన్పూర్ లో సిపిఐ ఆవిర్భవించిందని, దేశంలో దోపిడీ లేని,అంతరాలు లేని సమ సమాజ స్థాపన కోసం పెట్టుబడి దారి విధానాలకు వ్యతిరేకంగా కార్మిక,కర్షక,ప్రజా దోపిడీకి పాల్పడుతున్న వర్గాలకు రైళ్లు పరిగెట్టించే పార్టీ సిపిఐ అని అన్నారు.

## విద్యుత్‌శాఖ ఆర్టిజన్ల రిలే నిరాహార దీక్షలు ప్రారంభం



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: టీవీఏసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ పోస్టుల్లోకి కన్వర్షన్ చేయాలని కోరుతూ సోమవారం కరీంనగర్ లోని ఎస్ఈ కార్యాలయం ముందు శాంతియుత రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ నాయకులు సదానందం మాట్లాడుతూ ఆర్టిజన్ల ఏకైక డిమాండ్ అయిన కన్వర్షన్ సాధన కోసం చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు మద్దతు తెలపాలని, ఆర్టిజన్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై వీలైనంత త్వరగా ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. విద్యుత్ అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, అసోసియేషన్ సంఘాల నాయకులు, ఆర్టిజన్ కార్మికులు చేస్తున్న దీక్షలకు మద్దతు తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీవీఏసీ జేఏసీ కరీంనగర్ జిల్లా ఆర్టిజన్ నాయకులు శివ కృష్ణ, అమానుల్లా, రాష్ట్ర నాయకులు సదానందం, రఘునాథ్ రెడ్డి, జీవన్, శ్రీనివాస్ నాయక్,సంతోష్, రహీమ్,చందర్ సింగ్, వేణు, పరుశురాం, రవి, శ్రీకాంత్, చంద్రశేఖర్ ఆర్టిజన్లు పాల్గొన్నారు.

## పద్మానగర్ సమీకృత మార్కెట్‌కు ముగిసిన లక్కీడ్రా



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: అన్ని రకాల సౌకర్యాలతో మాడ్రన్ గా తీర్చిదిద్దిన పద్మానగర్ సమీకృత మార్కెట్ ను 23 వ తేదీన ప్రారంభం చేసి...వ్యాపారులకు స్టాల్స్ అప్పగిస్తామని నగరపాలక సంస్థ కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కళాభారతి ఆడిటోరియం లో పద్మానగర్ సమీకృత మార్కెట్ స్టాల్స్ కు లక్కి డ్రా ప్రశాంతంగా ముగిసింది. శాఖాహారం, మాంసాహారం, పూలు, పండ్లు కలుపుకొని మొత్తం 193 స్టాల్స్ కు కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అధ్యక్షతన రిజర్వేషన్ కెటగిరి ప్రకారం లక్కి డ్రా నిర్వహించడం జరిగింది. ఈ లక్కి డ్రా లో నగరపాలక సంస్థ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్టాల్స్ కోసం దరఖాస్తు చేసుకున్న వారిని మేయర్ యాదగిరి సునీల్ రావు తన చేతుల మీదుగా డ్రా తీసి స్టాల్స్ నెంబర్లను కేటాయించారు. లక్కి డ్రాలో 114 కూరగాయలు, 12 పండ్లు, 12 పూలు, 26 మాంసం స్టాల్స్ తో పాటు 22 షటర్స్ ను వ్యాపారులకు కేటాయించారు. ఈ సందర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ...నగరపాలక సంస్థ ద్వారా సుచి శుభ్రతలో కూడిన ఆహార పదార్థాలు ప్రజలకు అందించాలనే సంకల్పంతో పద్మానగర్ సమీకృత మార్కెట్ ను నిర్మాణం చేశామన్నారు. మొత్తం 193 మంది వ్యాపారులు అమ్మకాలు చేసుకునేలా వేరు వేరుగా స్టాల్స్, షట్టర్లు నిర్మాణం చేసి... పలు రకాల సౌకర్యాలు కల్పించామని తెలిపారు.


క్యాష్ లెస్
సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
TELANGANA STATE
PROHIBITION & EXCISE
Duty
Honour
Temperance
ఆరోగ్య
సహాయత
Excise
ఉద్యోగులకు, రిటైర్డ్
మరియు డిపెండెంట్ వారికి
నగదు రహిత వైద్య సేవలు
Cashless
/ Reimbursement
Super Speciality Hospital Services
సివిల్ హాస్పిటల్ ప్రక్కన
కరీంనగర్
Helpline :
9985 104 108
FORTUNE
MEDCARE HOSPITAL
Ray of HOPE
www.fortunemedcarehospitals.com